navనవభూమి

# జేఎన్‌టీయూహెచ్‌లో ఉత్సాహంగా ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ ఎంపికలు

- జాతీయ వేదికపై సత్తా చాటే సువర్ణావకాశం
- పలు దశల్లో కఠిన పరీక్షల ద్వారా విద్యార్థుల వడపోత
- యువతలో సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెరగాలి: వీసీ ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న వలంటీర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు



**భూమి శ్రీనివాస్ రెడ్డి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 18:** జాతీయ స్థాయిలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనడం విద్యార్థులకు లభించే అరుదైన గౌరవం అని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూహెచ్ ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ స్థాయి వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ ఎంపికలు శుక్రవారం వర్సిటీ ప్రాంగణంలో కోలాహలంగా జరిగాయి. క్యాంపస్‌లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ ఎంపికలకు వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ప్రతిభావంతులైన విద్యార్థి వలంటీర్లు ఎంతో ఉత్సాహంగా హాజరయ్యారు.

**యువతలో దేశభక్తి పెంపొందాలి..**



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ కిషన్ కుమార్ రెడ్డి, గౌరవ అతిథిగా వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఏ. జయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. జాతీయ సేవా పథకం ద్వారా యువతలో సమాజం పట్ల సేవా భావం, ఉన్నతమైన నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, అపారమైన దేశభక్తి పెంపొందుతాయని కొనియాడారు. ఇలాంటి పరేడ్ ఎంపికలు విద్యార్థులు తమలోని సృజనాత్మకతను, ప్రతిభను జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు గొప్ప వేదికగా నిలుస్తాయని ఆయన ఉద్ఘాటించారు. వాలంటీర్లు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**కఠిన పరీక్షల ద్వారా వడపోత..**

ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌కు ఉత్తమ వాలంటీర్లను ఎంపిక చేసేందుకు అధికారులు పలు దశల్లో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల శారీరక దృఢత్వాన్ని, నైపుణ్యాన్ని అంచనా వేసే క్రమంలో.. ఎత్తు కొలతలు, పది నిమిషాల్లో 1.5 కిలోమీటర్ల పరుగు పందెం, పరేడ్, డ్రిల్ తో పాటు వలంటీర్లలోని ప్రత్యేక ప్రతిభా ప్రదర్శనలను నిశితంగా పరిశీలించారు. వలంటీర్లు ఎంతో క్రమశిక్షణతో, జాతీయ భావంతో ఈ ఎంపిక ప్రక్రియలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ఎంపిక కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ ఆర్. సైదా, రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్ స్టాటిస్టికల్ ఇన్‌ఛార్జి నర్సింహా గౌడ్, జేఎన్‌టీయూహెచ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శోభారాణి పాల్గొన్నారు. వీరితో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు శ్రీనివాస్ రెడ్డి, నాయిని ఉదయ్ రంజన్ గౌడ్, పాటిల్, సునీత, వివిధ కళాశాలల వాలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ-రిపబ్లిక్ వేడుకలకు వలంటీర్ల ఎంపిక



ప్రీ రిపబ్లిక్ వేడుకలకు వలంటీర్లుగా ఎంపికైన విద్యార్థులు

**హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి):** యూనివర్సిటీల స్థాయిలో ప్రీ-రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎన్ఎస్ఎస్ వలంటీర్లను ఎంపిక ప్రక్రియను శుక్రవారం జేఎన్‌టీయూలో నిర్వహించారు. ఒకటిన్నర కిలోమీటర్ల దూరాన్ని 10 నిమిషాల్లో పూర్తిచేయడం, దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, శారీరక సామర్థ్యం, ప్రత్యేక ప్రతిభ ఆధారంగా వలంటీర్లను ఎంపిక చేసినట్లు వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ ద్వారా యువతలో సేవా భావం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించవచ్చన్నారు. ప్రీ రిపబ్లిక్ వేడుకలకు వలంటీర్లుగా ఎంపిక కావడం ద్వారా.. విద్యార్థులు తమ ప్రతిభను జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు మంచి అవకాశాన్ని కల్పించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు శ్రీనివాస్‌రెడ్డి, నాయిని ఉదయ్ రంజన్, పాటిల్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్‌తో క్రమశిక్షణ పెంపొందుతుంది: వీసీ



కార్యక్రమంలో వీసీ టీకేకే రెడ్డి



కవాతులో విద్యార్థినులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్‌తో విద్యార్థుల్లో క్రమ శిక్షణ పెంపొం దుతుందని జేఎన్‌టీయూ వీసీ డాక్టర్ టి. కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. వచ్చే ఏడాది(2027) దిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనేందుకు శుక్రవారం వర్సిటీ ఇండోర్ స్టేడియంలో నిర్వహిం చిన విద్యార్థుల ఎంపిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇది మంచి అవకాశమని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు వీలుం టుందన్నారు. దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ సందర్భంగా పలు దశల్లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిం చారు. ఎత్తు, పరుగు, పరేడ్ డ్రిల్లింగ్, ప్రత్యేక ప్రతిభా పోటీల్లో విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. జయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ ఆర్. సైదానాయక్, రాష్ట్ర ఎన్ ఎస్ఎస్ సెల్ స్టాటిస్టికల్ ఇన్‌ఛార్జి నర్సింహగౌడ్, ప్రోగ్రామ్ సమన్వ యకర్త డాక్టర్ ఎస్. శోభారాణి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు శ్రీనివాస్‌రెడ్డి, ఉదయ్‌రంజన్‌గౌడ్, పాటిల్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో ఎన్ ఎస్ ఎస్ ప్రీ-రిపబ్లిక్ డే పరేడ్ ఎంపికలు



నవ తెలంగాణ-కేపీహెచ్‌బీ

జెఎన్టియుహెచ్ లోని ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ స్థాయి వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ-రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ ఎంపికలు శుక్రవారం నిర్వహించారు. జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ ఎంపికల్లో వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా, రిజిస్ట్రార్ డా. ఏ. జయలక్ష్మి గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ ఆర్. సైదా, రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్ స్టాటిస్టికల్ ఇన్‌చార్జి నర్సింహా గౌడ్, జేఎన్‌టీయూహెచ్ ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. ఎస్. శోభారాణి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు. ప్రీ-రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌కు అర్హులైన వాలంటీర్ల ఎంపికలో భాగంగా ఎత్తు కొలత, 1.5 కిలోమీటర్ల పరుగును 10 నిమిషాల్లో పూర్తి చేయడం, పరేడ్, డ్రిల్, ప్రత్యేక ప్రతిభా ప్రదర్శన వంటి విభాగాల్లో పరీక్షలు నిర్వ హించారు. దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, శారీరక సామర్థ్యం, ప్రత్యేక ప్రతిభ ఆధారంగా వాలంటీర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ ద్వారా యువతలో సేవా భావం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందు తున్నాయన్నారు. ఇలాంటి ఎంపికలు విద్యార్థులు తమ ప్రతిభను జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు మంచి అవకాశాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు శ్రీనివాస్ రెడ్డి, నాయిని ఉదయ్ రంజన్ గౌడ్, పాటిల్, సునీత, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.